# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 498 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.25.10.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











## బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

కర్నూల్‌లో బస్సు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ దిగ్భ్రాంతి, మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన సీఎం, ప్రమాదంపై సీఎస్, డీజీపీతో మాట్లాడిన సీఎం రేవంత్, తక్షణమే హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచన

## కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ డాక్టర్ ప్రకాష్ జాదవ్



**ఖమ్మం జిల్లా అక్టోంబర్ 24, నివాస్ న్యూస్:-**

కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర అగ్ని ప్రమాద ఘటనపై నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ డాక్టర్ ప్రకాష్ జాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి బెంగుళూరు వెళ్తున్న బస్సు దుర్ఘటనకు గురై పలువురు ప్రాణాలు కోల్పోవడం హృదయవిదారకమని అయన పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వారికి మెరుగైన వైద్యసేవలు, తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు

## ఆస్ట్రేలియాలోని విక్టోరియా పార్లమెంటును సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు, శుక్రవారం విక్టోరియా పార్లమెంటును సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప్రక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంట బిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబు దారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ– విక్టోరియా ఇన్‌స్టిట్యూ షనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియా డారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.


S.S. MINI సూపర్ మార్ట్ అమ్మబడును

అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.

Contact : 8522822750, 9000005078


## సందీప్ కుటుంబానికి ఆమెరిక నుండి సహాయం

**మానవత్వం చాటుకున్న హరికృష్ణ**

**బాధిత కుటుంబానికి సెక్షన్ అధికారి రాజేష్ ద్వారా సహాయం అందజేత**

**ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ కృషి, హరికృష్ణ మానవతా స్పందన పట్ల గ్రామస్థుల కృతజ్ఞతలు**

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కొత్తగూడ . సహాయం చేయాలనే మనసుంటే దూరం అడ్డంకి కాదని నిరూపించిన సంఘటన కొత్తగూడ మండలంలోని చోటు చేసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏంపల్లి సందీప్ కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన కొత్తగూడ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్, అమెరికాలో నివసిస్తున్న తన స్నేహితుడు హరికృష్ణకు విషయం వివరించారు. విషయం తెలిసిన వెంటనే హరికృష్ణ హృదయపూర్వకంగా స్పందించి. బాధిత కుటుంబానికి నావంతు సహాయంగా 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు లను ఫారెస్ట్ సెక్షన్ అధికారి రాజేష్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఆ సహాయం అందిన



సందీప్ కుటుంబం కన్నీటి పర్యంతమై దూరం ఎంత ఉన్నా మనసుంటే సహాయం చేయొచ్చు అని చెప్పిన మాటను కార్యరూపం దాల్చిన హరికృష్ణ మానవత్వానికి ప్రతీకగా నిలిచారని సెక్షన్ అధికారి రాజేష్ ను, సహాయ దాత రామకృష్ణ కు గ్రామ పెద్దలు, స్థానికులు ధన్యవాదములు తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కంగాల నాగేశ్వరావు, ఏంపల్లి నాగేశ్వరావు, జంగాల వినయ్, అజ్మీర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పసుపులేటి వినోద్



**నివాస్ న్యూస్ చిట్వేల్, అక్టోబర్ 24:**

అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం వెంకటరాజపల్లె వాస్తవ్యులు పసుపులేటి నారాయణ పసుపులేటి ప్రమీల దంపతుల కుమారుడు పసుపులేటి జగదీష్ గాయత్రి వివాహ మహోత్సవం శుక్రవారం నాడు కోదండరామస్వామి దేవస్థానం లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ యువనాయకుడు పసుపులేటి పవన్ కుమార్ అభిమాని పసుపులేటి వినోద్ నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం శ్రీ కోదండరామస్వామి వారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో

పసుపులేటి సుబ్రహ్మణ్యం పసుపులేటి నాగేంద్ర పసుపులేటి విశ్వనాధ్ పసుపులేటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. నూతన వధూవరులు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని పసుపులేటి వినోద్ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు.. నామినేషన్ వేసిన 81 మందిలో 23 మంది అభ్యర్థులు ఉపసంహరణ. కాంగ్రెస్ నుంచి ఉప ఎన్నిక బరిలో నవీన్ యాదవ్.. బీఆర్ఎస్ నుంచి పోటీలో మాగంటి సునీత.. బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీ.

# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాప్రాలలో అన్ని
జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు
నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి
ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## అభివృద్ధి పక్షాన నిలబడాలి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే జారె



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంచార్జ్ మంత్రివర్యులు ధనసరి సీతక్క మరియు రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు తో కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రజలకు మేలు చేసే విధానాలతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పక్షాన నిలిచి నవీన్ యాదవ్ ఘన విజయంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఉద్యమకారులను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం.

**హామీలను నెరవేర్చకుంటే స్థానిక ఎలక్షన్ లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతాం.**
**ఇంటి స్థలం,పెన్షన్ ఇవ్వాలి.**
**తెలంగాణ ఉద్యమకారుడు దారావత్ భాస్కర్ డిమాండ్.**

**కురవి అక్టోబర్24(నివాస్ న్యూస్)**

ఇచ్చిన హామీలను యదిమార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఉద్యమకారులు సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు.కురవి మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దారావత్ భాస్కర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,వాటితోపాటు పెన్షన్ 25000 రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో గద్దలెక్కారని మండిపడ్డారు.ఉద్యమకారులను మరిచిన ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు స్థానిక ఎలక్షన్ లో డిపాజిట్లు రాకుండా పోతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేకపోతే తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులు ఒకటిగా సంకేతమై ప్రభుత్వంపై ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి తెలంగాణ రాష్ట్రంలోనే కాంట్రాక్టుల వాటాల కోసం కొట్లాడుకుంటున్నారు. తెలంగాణ ప్రజలను ఉద్యమకారులను పట్టించుకోకుండా వారి పర్సంటేజ్ కోసం ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు.



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ఉద్యమకారులను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే సత్తా కూడా ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ఉద్యమకారుల పట్ల శాసనసభలో ప్రస్తావన తేవాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియపరచాలన్నారు.

# కోపం హద్దులు దాటుతున్నప్పుడు మౌనంగా ఉండటమే మంచిది



ఎందుకంటే మౌనాన్ని మించిన సమాధానం మరొకటి లేదు
అరుపులు గెలుపు కాదు
మౌనం ఓటమి కాదు సమయానికి తగినట్లుగా ఉండడమే మనిషి గొప్ప లక్షణం...
కోపం వచ్చినప్పుడు గట్టిగా అరవడానికి బలం అవసరం లేదు...
కానీ,
తమాయించుకొని, నిశ్శబ్ధం గా ఉండడానికి చాలా శక్తి అవసరం
ఓపిగ్గా బ్రతకడం నేర్చుకుంటే బ్రతుకు భారం అనిపించకుండా సాగిపోతుంది జీవితం
కోపంతో ఏమీ సాధించలేము. అయినవారిని కానివారుగా చేసుకోవటం తప్ప
గర్వంతో కూడా ఏమీ సాధించలేము.అందరిలో ఒంటరిగా మిగలడం తప్ప

# వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య?



**హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ రంగారావు,బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న వనం శ్రీవర్ష,(14) అనే విద్యార్థిని శుక్రవారం ఉదయం గదిలో ఎవరు లేని సమయంలో ఆత్మ హత్యకు పాల్పడింది.. విద్యార్థుల కథనం మేరకు.. శ్రీ వర్ష దీపావళి సెలవులకు వెళ్లి గురువారమే పాఠశాల కు తిరిగి వచ్చింది. ఈరోజు ఉదయం ఉపాధ్యాయు రాలి సెల్ నుండి ఆమె తల్లిదండ్రులకు కాల్ చేసింది. తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండనని మొరపెట్టుకుంది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నామని బదులి చ్చారు. ప్రార్థన సమయం కావడంతో విద్యార్థులందరూ బయటకు రాగా శ్రీ వర్ష కనిపించలేదు. దీంతో డార్మెంటరీ హాల్ కి వెళ్లి చూడగా ఆమె చున్నీతో ఉరివేసుకొని విగత జీవిలా కనిపించింది. వెంటనే ఉపాధ్యాయులు ఆమె తల్లి దండ్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. శ్రీవర్ష స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్. కాగా సంఘటన స్థలాన్ని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐలు దివ్య, ప్రవీణ్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రావులపాలెంలో విషాదం

కొత్తపేట : రావులపాలెంలో విషాదం నెలకొంది. కర్నూలులో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో రావులపాలేనికి చెందిన కొవ్వూరు శ్రీనివాసరెడ్డి(39) సజీవదహనమయ్యారు. ఆయన స్వగ్రామం రావులపాలెం మండలం ఊబలంక. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తల్లి మృతి చెందడంలో తండ్రి, అలాగే అతని మావయ్య కూడా అతనితోనే కలిసి ఉంటున్నారు. శ్రీనివాసరెడ్డి క్రేన్ ఆపరేటర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇద్దరు సోదరిలకు వివాహం చేశారు. వారంతా రావులపాలెంలోనే స్థిరపడ్డారు. దీంతో శ్రీనివాసరెడ్డి కుటుంబం కూడా రావులపాలేనికి వచ్చేసింది. రావులపాలెంలోని ఆదిలక్ష్మినగర్ ఐదో వీధిలో ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వీరందరికీ శ్రీనివాసరెడ్డే దిక్కు. ప్రస్తుతం ఆయన పని చేసే క్రేన్లు బెంగళూరులో ఉన్నాయి.

# జూబ్లీహిల్స్ లో 2 కోట్ల 83 లక్షలు512 లీటర్ల మద్యం సీజ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీగా నగదు, మద్యం పట్టుబడుతోంది. ఇప్పటివరకు 2 కోట్ల 83 లక్షల నగదు 512 లీటర్ల మద్యం సీజ్ చేశారు అధికారులు. నియోజకవర్గంలో 45 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 45 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు . ఈ బృందాల వాహనాలకు జీపీఎస్, పీటీజెడ్ కెమెరాలను అమర్చి, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి 24గంటలు పర్యవేక్షిస్తున్నారు. అక్టోబర్ 24తో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసిపోగా.. జూబ్లీహిల్స్ బరిలో 58 మంది పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. సిట్టింగ్ సీటు దక్కించుకోవాలని బీఆర్ఎస్, జూబ్లీహిల్స్ లో గెలవాలని అధికార పార్టీ, సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్ .. 14న కౌంటింగ్ జరగనుంది. జూబ్లీహిల్స్ లో మొత్తం 4,లక్షల 13వందల 65 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు - 2 లక్షల8 వేల 561.. లక్షా 92వేల779 మహిళల ఓట్లు,25 ఇతరుల ఓట్లు ఉన్నాయి .

నియోజకవర్గంలోని మొత్తం 407 పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా, వీటిలో 54 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. పోలింగ్ రోజున ఈ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం.పత్తి మద్దతు ధర రూ.10,000 ప్రకటించాలి

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం. పత్తి పంటకు మద్దతు ధర రూ.10,000 ప్రకటించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేసిన రైతులకు అతివృష్టి మూలాన పెట్టుబడులు పెరిగి భారీగా దిగుబడులు తగ్గటంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారని,తగ్గిన దిగుబడులతోపాటు ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలతో తక్కువ ధరలకు కొనుగోలు చేయడంతో పత్తి తీత కూలీలకు సరిపోయే పరిస్థితులు కూడా కనబడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఈ ఏడాది కఠిన వాతావరణ పరిస్థితులు, పెరిగిన ఎరువుల,పురుగుమందుల ధరలు రైతులపై తీవ్రమైన భారం మోపాయని పేర్కొన్నారు.ప్రత్యేకంగా పత్తి పంట సాగు చేస్తున్న చిన్న,మధ్య తరగతి రైతులు ఉత్పత్తి,వ్యయాలు అధికంగా ఉండటంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు.పత్తి పంటకు ఎకరాకు 25 నుండి 30 వేల రూ.రైతులకు ఖర్చు రాగా ఒక ఎకరాకు ఒకటి లేదా రెండు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు.ప్రస్తుత మార్కెట్ ధర రైతులకు సరిపడదని,పత్తి క్వింటాలుకు రూ పదివేల మద్దతు ధరని గుర్తించి వారి చెమట తో పండించిన పత్తికి న్యాయమైన ధర అందించడం ప్రభుత్వ ధర్మం అని అన్నారు.పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించడం అంటే రైతును రక్షించడం అవుతుందని గుర్తు చేస్తూ రాష్ట్రప్రభుత్వం పత్తి పంటకు వెంటనే మద్దతు ధర రూ.10,000 ప్రకటించి,అతివృష్టి వల్ల నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## కోటిపల్లి రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి.రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు క్రీడా శాఖల మంత్రి వాకిటి శ్రీహరి తాండూరు నియోజకవర్గంలోని కోటిపల్లి రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మత్స్య అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శప్రాయంగా మారాయి. కోటిపల్లి రిజర్వాయర్‌లో రూ. 16.78 లక్షల వ్యయంతో 10.72 లక్షల చేప పిల్లలను విడుదల చేశాము. వీటిలో 4.18 లక్షల బొచ్చే, 5.49 లక్షల రోహు, 1.05 లక్షల మోసు చేప పిల్లలు ఉన్నాయి.

ఈ పథకం ద్వారా 25 మత్స్య సహకార సంఘాలకు చెందిన సుమారు 1000 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. మొదటి విడతగా ఈ రోజు 3 లక్షల చేప పిల్లలను విడుదల చేశాము. మిగతా 7.72 లక్షలను వారం రోజుల్లో విడుదల చేస్తామని తెలిపారు.

తాండూరు నియోజకవర్గంలోని 277 నీటి వనరులలో మొత్తం 44.22 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్టు.

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీపై చేప పిల్లల పంపిణీ చేస్తుందని తెలిపారు.

మత్స్యశాఖకు ఈ సంవత్సరం ప్రభుత్వం రూ.122.22 కోట్ల బడ్జెట్ కేటాయించింది. అందులో రూ.93 కోట్లతో 84 కోట్ల చేప పిల్లలు, రూ.29 కోట్లతో 10 కోట్ల రొయ్య పిల్లలను పంపిణీ చేస్తున్నాం. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మత్స్యకార కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక లబ్ధి కలుగుతుంది అని పేర్కొన్నారు.

నా మొదటి క్యాబినెట్ సమావేశంలోనే మత్స్యశాఖకు నిధులు కేటాయించాలని కోరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రూ.123 కోట్లు కేటాయించారు. నా మొదటి సంతకం చేప పిల్లల పంపిణీపై, రెండవ సంతకం మత్స్యకారుల 5 లక్షల ఇన్సూరెన్స్ పై జరిగింది అని తెలిపారు.

ప్రతి చెరువు వద్ద ఏ రకం చేపలు, ఎన్ని చేప పిల్లలు విడుదల చేశామో వివరాలతో బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని చెరువులకు మొబైల్ ఫిష్ అవుట్‌లెట్లు అందించనున్నాం. ఇప్పటికే 35 మహిళా సంఘాలకు ఈ అవుట్‌లెట్లు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.



తాండూరు పట్టణంలో రూ.50 లక్షల వ్యయంతో ముదిరాజ్ భవనం నిర్మాణం జరుగుతోంది. సామాజిక న్యాయం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి కట్టుబాటు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని పోరాటం కొనసాగుతోంది అని మంత్రి పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్నవారికి ఉన్న నిబంధనను ఎత్తివేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు రాజకీయాల్లో రాణించే అవకాశం కల్పించాం, అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఎమ్మెల్సీ కవిత జనం బాట?



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ఏర్పాటు పై కీలక వ్యాఖ్యలు చేశారు. బహిష్కరణ తర్వాత దూకుడుగా వ్యవహరిస్తు న్న కవిత శనివారం నుంచి జనంబాట పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నా రు. ప్రజలు కోరుకుంటే తప్ప కుండా తాను రాజకీయ పార్టీ పెడతానని స్పష్టం చేశారు. అయితే పార్టీ పెడితే తనకు కాదని.. ప్రజలకు మేలు జరగాలని కవిత ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం తెలంగాణ జాగృతి సామా జిక సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాల గురించి తాను పుష్కలంగా మాట్లాడతానని స్పష్టం చేశారు. రాజకీయాల గురించి మాట్లాడాలంటే రాజకీయ తెలంగాణ జాగృతి రాజకీ య పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదని తెలిపారు. ఒక వేళ తననుంచి పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తానన్నారు. అందులో ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. ఆంధ్రలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయని, కేరళలో అయితే గల్లీకి ఒక పార్టీ ఉందని గుర్తుచేశారు. ఈ నెల 25న నిజామాబాద్ నుంచి ప్రారంభమయ్యే 'జనం బాట' కార్యక్రమం 33జిల్లాల్లో 4నెలలు పాటు జరుగుతుందని కవిత తెలిపారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు ఉంటానని.. అక్కడి సమ స్యలు తెలుసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా మేధావులు, విద్యావంతు లు, రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాలను కలుస్తానని వెల్లడించారు.

# మున్సిపల్ కార్మికుల విధుల బహిష్కరణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

మున్సిపల్ కార్మికులు ఈఎస్ఐ కి వెళ్లి వైద్యం చేయమని చెప్తే మీ డబ్బులు చెల్లించలేదు కావున వైద్యం చేయము అని అన్నారు మున్సిపల్ కార్మికుల ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉంది ఇద్దరి కాల్ తొలగిస్తే తప్ప వాళ్ళు బతికే పరిస్థితి లేదు ఈఎస్ఐ డబ్బులు చెల్లించి ఈఎస్ఐ ద్వారా ట్రీట్మెంట్ చూపించాలని నిరసన తెలియజేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు కూర్చున్నారు మున్సిపల్ కార్మికులు

# పోలీస్ అమరవీరుల జీవితాలు చిరస్మరణీయం : మక్తల్ సీఐ. రామ్ లాల్.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మక్తల్ సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు.

# బికినీతో గంగానదిలో స్నానం ఉత్తరాఖండ్,రిషికేశ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

గంగానదిలో బికినీతో స్నానం ... నెట్టింట చర్చ. గంగానదిలో బికినీతో స్నానం చేయడం చర్చనీయాంశంగా మారింది. ఉత్తరాఖండ్లోని రిషికేశ్లో ఓ విదేశీ పర్యాటకురాలు బికినీ ధరించి, మెడలో పూలదండలు వేసుకుని నీటిలోకి దిగి ఈత కొట్టింది. ఈ ఘటనపై నెటిజన్లు రెండుగా విడిపోయారు. అందులో తప్పేముందని, పురుషులు ఇన్నర్వేర్తోనే అక్కడ స్నానం చేస్తారని కొందరు వాదిస్తున్నారు. పవిత్ర గంగలో ఇలా చేయడమేంటని, మన సంప్రదాయాలకు విరుద్ధమని మరికొందరు విమర్శిస్తున్నారు.

# సౌత్ వెస్ట్ ఎయిర్లైన్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ను హైదరాబాదులో ఏర్పాటు చేయనున్నారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

అమెరికాకు చెందిన ప్రఖ్యాత విమానయాన సంస్థ సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ తన గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో జరిగిన సమావేశంలో సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి బృందం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. ప్రపంచ పెట్టుబడులకు, సాంకేతిక ఆవిష్కరణలకూ కేంద్రంగా నిలుస్తోన్న హైదరాబాద్ నగరంలో గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల విధానాలు, అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా, 2034 నాటికి తెలంగాణను $1 ట్రిలియన్, 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లారెన్ వుడ్స్ , చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ టామ్ మెరిట్ , హెడ్ లీగల్ కౌన్సిల్ జాసన్ షైయింగ్ , HEX అడ్వైజరీ గ్రూప్‌కు చెందిన సార్థక్ బ్రహ్మ గారు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిఐఐ పార్ట్నర్షిప్ సమిట్ రోడ్ షోలో ఏపీ ఐటీ శాఖల మంత్రి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్(ఏ ఐ బి సి) ప్రతినిధులతో మెల్ బోర్న్ లోని గ్రాండ్ హయత్ హెటల్ ది రెసిడెన్సీ హాల్ లో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు గారి సమర్థవంతమైన నాయకత్వంలో దూసుకుపోతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

# అప్పుల ఊబిలో తెలుగు రాష్ట్రాల ప్రజలుదేశంలోనే ఫస్ట్.!

## 2020-21 లెక్కలు వెల్లడించిన కేంద్ర గణాంకశాఖ
## ఏపీలో 43.7%, తెలంగాణలో 37.2% మందికి రుణాలే ఆధారం
## ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లో కర్ణాటక టాప్, ఏపీకి సెకండ్ ప్లేస్
## దక్షిణాదిలో అప్పుల ఊబిలో చిక్కుకున్నది 31.8% మంది
## ఈశాన్య రాష్ట్రాల్లో కేవలం 7.4 శాతం మందికే అప్పులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24




హైదరాబాద్: ఏపీ, తెలంగాణ ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయినట్టు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. 2020-21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పులపై ఆధారపడినట్లు నివేదిక తెలిపింది. తొలి రెండు స్థానాల్లో వరుసగా ఏపీ, తెలంగాణ నిలిచాయి. కర్ణాటకలో 15 ఏళ్లకు పైబడిన జనాభాలో బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధానం (ఫైనాన్షియల్ ఇంక్లూజన్) (95.9%) కాగా, ఆ తర్వాత 92.3% మందితో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. కర్ణాటకలో 23.2% మందిపైనే అప్పుల భారం ఉండగా, తెలంగాణలో 86.5% మందే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారు.

ఈ విషయంలో దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో నిలిచింది. మొత్తంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1% మంది జనాభా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలోకి రాగా, 31.8% మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈశాన్యరాష్ట్రాల ప్రజల్లో 80.2% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలోకి రాగా, 7.4% మందికే అప్పులున్నాయి. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ శాతం హిందువులు 88.1%, ముస్లింలు 80.8శాతం నమోదైంది. అప్పుల భారం పెద్ద కుటుంబాలపై తక్కువగా, చిన్న కుటుంబాలపై అధికంగా ఉన్నట్లు గణాంకాలు తేల్చాయి.

| రాష్ట్రం | ఫైనాన్షియల్ ఇంక్లూజన్ | అప్పుల శాతం |
|---|---|---|
| ఏపీ | 92.3 | 43.7 |
| తెలంగాణ | 86.5 | 37.2 |
| కేరళ | 91.0 | 29.9 |
| తమిళనాడు | 92.0 | 29.4 |
| కర్ణాటక | 95.9 | 23.2 |
| తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రాల ప్రజలు | | |
| ఢిల్లీ | 87.3 | 3.4 |
| ఛత్తీస్ గఢ్ | 91.1 | 6.5 |
| అసోం | 80.4 | 7.1 |
| గుజరాత్ | 80.8 | 7.2 |
| జారండ్ | 80.8 | 7.5 |

# 2025జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. ముగిసిన నామినేషన్ల పరిశీలన ఎన్నింటికి ఆమోదం లభించిందంటే.

హైదరాబాద్ నివాస్ న్యూస్




అక్టోబర్ 24 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల పరిశీలన పూర్తైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల దాఖలుకు మంగళవారంతో గడువు ముగియగా. 321 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేశారు. ఫార్మాసిటీకి భూములిచ్చిన రైతులు, ఆర్ఆర్ఆర్ భూసేకరణలో భూములు కోల్పోనున్నవారు, నిరుద్యోగ జేఏసీ, మాలసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడంతో ఈ స్థాయిలో నామినేషన్లు వచ్చాయి. ఇక, ఎన్నికల అధికారులు బుధవారం ఉదయం 11 గంటల నామినేషన్ల పరిశీలన ప్రారంభించగా... భారీగా నామినేషన్లు దాఖలు అయిన నేపథ్యంలో ఈ ప్రక్రియ చాలా సమయం తీసుకుంది. అయితే 321 నామినేషన్లను పరిశీలించిన అధికారులు 135 నామినేషన్లు ఆమోదించగా, 186 నామినేషన్లను తిరస్కరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన తర్వాత. 81 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 135 నామినేషన్లను ఆమోదం తెలిపినట్టుగా ఎన్నికల సంఘం వెల్లడించింది. వివిధ కారణాల చే 130 మంది అభ్యర్థులు వేసిన 186 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే ఈ ప్రకారం. ప్రస్తుతం 81 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్టుగా లెక్క. అయితే నామినేషన్ల విత్ డ్రా చేసుకునేందుకు శుక్రవారం (అక్టోబర్ 24) వరకు సమయం ఉంది. నామినేషన్ల విత్ డ్రా గడువు ముగిసిన తర్వాత చివరగా బరిలో నిలిచిన అభ్యర్థుల పేర్లను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు నవీన్ యాదవ్ (కాంగ్రెస్), మాగంటి సునీత (బీఆర్ఎస్), లంకల దీపక్ రెడ్డి (బీజేపీ) నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆమోదించారు. ఇందులో నవీన్ యాదవ్ మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, మాగంటి సునీత నాలుగు సెట్లు, దీపక్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు ఆమోదం పొందడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు.బి ఇక, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 24 వరకు అవకాశం ఉంది. ఆ తర్వాత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# కృష్ణ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో డ్రగ్స్ పై అవగాహన

## కృష్ణ ఎస్సై ఎస్ఎం.నవీద్.




నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ ఎస్.ఎం. నవీద్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టేందుకు అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# యువత భవిష్యత్ కు మార్గదర్శకంగా గైడెన్స్ సెంటర్.

## మిల్లీ ఫోరం సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభం. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్ కె ఉస్మాన్, ఎం ఏ కె పైసల్








సంగారెడ్డి,అక్టోబర్ 24,నివాస్ న్యూస్...సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇస్లామిక్ సెంటర్ లో మిల్లీ ఫోరం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన గైడెన్స్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. మిల్లీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్ వహీద్, మహమ్మద్ ముక్తార్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మిల్లీ ఉమూర్ సెక్రెటరీ డాక్టర్ ఎస్ కె ఉస్మాన్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ కె పైసల్ చేతుల మీదగా సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ కె ఉస్మాన్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగార్థులు, కుటుంబ సంబంధిత కలహాలపై కౌన్సిలింగ్ యువతకు ఉద్యోగావకాశాలు ,విద్యార్థులకు చదువులో మరెన్నో సమస్యలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని,యువత తమ భవిష్యత్ ప్రణాళికలకు మార్గదర్శకంగా ఈ గైడెన్స్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎం ఏ కె పైసల్ మాట్లాడుతూ మిల్లీ ఫోరం ప్రజల అవసరాల కోసం ఇప్పుడు ముందు వరుసలో ఉంటుందని, పూర్వం ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై అవగాహన కల్పించడం, యువతకి కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, వివిధ కోర్సుల వివరాలు అందించడం వంటి సేవలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులో ఉంటాయని అన్నారు. యువత లో ఉన్న అపార నైపుణ్యాన్ని వెలికితీసి, కాలానికి తగినట్టుగా తీర్చిదిద్దితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సుసాధ్యమవుతుందని అన్నారు. దేశానికి యువతను ఒక వెన్నుముక లాంటి వారిని, జాతికి వారు తరగని ఆస్తి అని అన్నారు. జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువతకు ఇప్పుడు కొనసాగుతున్న షార్ట్ టర్మ్ కోర్సులు, స్కిల్ డెవలప్మెంట్, జాబ్ ఓరియంటెడ్ కోర్సుల గురించి యువతలో అవగాహన కల్పించాలని మిల్లీ ఫోరం సభ్యులనుకు సూచించారు. అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి సెంటర్లు ప్రారంభించడం అన్ని రంగాల వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మిల్లీ ఫోరం వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హాఫీజ్ ఔర్ ఖారి అబ్దుల్ రజాఖ్ సహాబ్,రాష్ట్ర అసోసియేట్ సెక్రెటరీ సయ్యద్ మునీరుద్దీన్, ఎంఏ హకీమ్, ఉపాధ్యక్షులు సయద్ షానవాజ్, షఫ్యూర్ రహ్మాన్,మహమ్మద్ ఖమర్ అలం,మహమ్మద్ మహమూద్ అలీ, జాయింట్ సెక్రెటరీలు ఎం ఎ గఫార్, మహమ్మద్ ముజాహిద్ అలీ, ఎంఎ రషీద్, అడ్వైజర్లు మహమ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ కమురుద్దీన్ బుఖారీ, మౌలానా ఇబ్రహీం ఖాన్, మీల్లీ ఫోరం సభ్యులు మత పెద్దలు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 24 తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో దీనిని అమలు చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లే పనులు ఇవే..

ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం నియమిస్తారు. వీళ్ళు భూముల వివరాలను పరిశీలించడం, అవకతవకలు ఉన్నవాటిపై విచారణ నిర్వహించడం, అటవీ భూములకు సంబంధించిన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం వీరికి ఉంటుంది.

అదనపు కలెక్టర్ విధులు ఇవే..

అదనపు కలెక్టర్ పదవిలో ఉన్న అధికారులు కలెక్టర్‌కు సహాయంగా రెవెన్యూ కార్యకలాపాలు, భూముల కేటాయింపులు, పౌరసరఫరాలు, భూభారతి వంటి అంశాలన పర్యవేక్షిస్తారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలను చూసుకుంటారు. పరిశుభ్రత, పచ్చదనం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తారు మరియు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తర్వాత వీరు ముఖ్యంగా ఉంటారు.

# కొలికపూడి రేషన్ మాఫియా పై మాట్లాడిన మాటలు - వాస్తవాలే - నియోజకవర్గంలో రేషన్ మాఫియాకు సహకరిస్తున్నది అధికారులు - నాయకులే



నివాస్ న్యూస్:అక్టోబర్,24 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా వీఆర్ లో ఉన్న ఒక అధికారిని తిరువూరు నియోజకవర్గానికి లక్షలు పెట్టి తీసుకు వచ్చింది ఒక రేషన్ మాఫియా డాన్! ఆ అధికారికి నియోజకవర్గంలో పోస్ట్ రావడానికి సహకరించింది ఒక బడా నాయకుడు! ఆ అధికారి వచ్చిన దగ్గర నుండి తిరువూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో! విచ్చలవిడిగా చెలరేగుతున్న రేషన్ మాఫియా!మండల పరిధి అధికారులను శాసిస్తున్న నియోజకవర్గ పరిధి అధికారి! ఎన్నికల సమయంలో తిరువూరు మండలం నుండి అక్రమ రేషన్ బియ్యం! లారీలో తరలిస్తుండగా సమాచారంతో జర్నలిస్టుగా అడ్డుకొని! ఇది నియోజకవర్గ అధికారికి ఫోన్ చేస్తే – ఒక జర్నలిస్ట్ ని రేషన్ మాఫియా చేతులలో ఆపదలో ఉన్నాను అని తెలుపగానే! ఫోన్ కట్ చేసిన ఈ నియోజకవర్గ అధికారి – వెంటనే మండలాధికారికి ఫోన్ చేస్తే స్పందించని అధికారి! లోకల్ రెవెన్యూ అధికారుల నుండి పై ఉన్న అధికారుల వరకు ఫోన్ ఎత్తి స్పందించని తీరులో! అదే రేషన్ మాపియాతో నియోజకవర్గ పరిధిలో ఉన్న అవినీతిని,అక్రమాలను కాపాడాల్సిన అధికారి! అది రేషన్ మాఫియా తో జర్నలిస్టుపై దాడి చేపించి తప్పుడు కేసులు బనాయించిన అధికారి! శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు రేషన్ మాఫియా పై ప్రస్తావించిన! మాటలు వాస్తవాలే – తిరువూరు నియోజకవర్గంలో రేషన్ మాఫియా నుండి–మట్టి మాఫియా–ఇసుక మాఫియా–వరకు! బడ నాయకుల కనుసైగల్లో– నియోజకవర్గ మండల అధికారుల ఆధ్వర్యంలోనే వ్యాపారాలు నడుస్తున్న వైనం! మండల పరిధిలో పని చేస్తున్న అధికారులు–ఆ నియోజకవర్గ అధికారి మాట వినాల్సిందే! ఎందుకు సాక్ష్యాలు ఆధారాలు కావాలంటే – బహిరంగ చర్చలకు వస్తే ప్రూఫులు ఆధారాలతో సహా సూపించటానికి సిద్ధంగా ఉన్న! నియోజకవర్గ – ప్రతిపక్ష – ప్రజాపక్ష నేత – జర్నలిస్టు మెహర్ బాబా రేషన్ మాఫియా – మట్టి మాఫియా – ఇసుక మాఫియా పై – వాస్తవాలు మరో సంచికలో!


# ములుగు జిల్లాలో ప్రజల గోస


వాజేడు – వెంకటాపురం వేదన

వాడవాడల్లో పిచ్చికుక్కల స్వైర విహారం,

ఇసుక లారీల దుమ్ముతో ఊపిరాడని జనవేదన!

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టే కథనం.







వెంకటాపురం నివాస్ న్యూస్, అక్టోబర్ 24:

ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం మండలాల ప్రజలు ఈ మధ్య కాలంలో దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పిచ్చికుక్కల స్వైర విహారం, మరోవైపు ఇసుక లారీల దుమ్ముదూళి ๑ ఈ రెండూ కలిసి ప్రజల రోజువారీ జీవనాన్ని నరకయాతనగా మార్చేశాయి. గ్రామ వీధులలో పిచ్చికుక్కలు విరుచుకుపడుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లడానికీ, వృద్ధులు బయటకు రావడానికీ భయపడుతున్నారు. వెంకటాపురం మండలంలోని ఎస్సీ మర్రిగూడెం గ్రామంలో ఎనిమిది మందిపై పిచ్చికుక్కలు దాడి చేసిన ఘటన ప్రజల మనసుల్లో భయాన్ని మరింత పెంచింది. ఇక ఇసుక లారీలు రాత్రింబగళ్లు దుమ్ము లేపుతూ ఊరంతా పొగమంచుతో కప్పేస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు శ్వాసకోశ సమస్యలతో సతమతమవుతున్నారు. అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్య ధోరణిలో ఉండటంతో ప్రజల్లో ఆగ్రహం ఉవ్వెత్తున ఎగసిపడుతోంది.

ప్రజలు కన్నీరు మింగుతూ చెబుతున్నారు ๑

“పిచ్చికుక్కల భయంతో పిల్లలు బయటకు రావడానికీ భయపడుతున్నారు.
ఇసుక లారీల దుమ్ముతో ఊపిరాడట్లేదు.
మాకు ప్రాణాలు కావాలి గాని మాటలు కాదు, వాగ్దానాలు కాదు.”

ఈ దుస్థితిని చూసి మాకు వేమన మాటలు గుర్తుకు వస్తున్నాయి ๑

“ధనమేల గాక ధర్మమేల గాక,
దయలేని వాడు మానవుడు కాదు.”

అలాగే కాళోజీ గారి పదాలు ప్రజల గోసను ప్రతిబింబిస్తున్నాయి ๑

“పల్లెదారి పీడనే దేశదుఃఖం, ప్రజల గోసే ప్రభుత్వ బలహీనత.”

ప్రజలు ఇక మౌనం వీడారు. ఘాటుగా ప్రశ్నిస్తున్నారు ๑

“ప్రజల ప్రాణాల కంటే అధికారుల మత్తు విడువరా?

ఈ నిర్లక్ష్యం కొనసాగితే మేము రోడ్లపైకి దిగుతాం!” ఊరు ప్రజల హెచ్చరిక

వాజేడు, వెంకటాపురం ప్రజలు ప్రభుత్వానికి, గ్రామపంచాయతీ అధికారులకు వినతి చేస్తున్నారు ๑

“మా ఊరును కాపాడండి, మా ప్రాణాలు రక్షించండి, కుక్కల దాడులు ఆపండి, ఇసుక లారీల దుమ్మును నియంత్రించండి.”

ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి చర్యలు తీసుకుంటారా?

లేక ప్రజల గోసలను మళ్లీ నిర్లక్ష్యపు మబ్బులో ముంచుతారా?

ప్రజలు భయంతో, నిరాశతో ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని జీవిస్తున్నారు.

వారి మనసులో ప్రతిధ్వనించే వేమన వాక్యం ఒక్కటే ๑

“మనసు కలవాడే మానవుడు,
దయలేని వాడే దుర్మార్గుడు.”

# ఏబి వెంకటేశ్వర రావుమాజీ డిజి.

తిరుపతి నివాస్ న్యూస్ అక్టోబర్ 24



ఆదారాలతో సహా వెము విద్యుత్ అవినీతిపై చూపించాము. ఇది ట్రయిలర్ మాత్రమే. పకడ్బందీగా అవినీతి సామ్రాజ్యం నిర్మించారు. రెండు ప్రభుత్వాల ప్రేమకథ. ఇందులో హీరోయిన్ ఒకరే..హీరోలు మాత్రము ఇద్దరు.. మాకు వ్యక్తిగతంగా ఎవ్వరి మీదా లేదు..ఈ దందా వల్ల పెద్ద స్థాయిలో పెద్ద ఎత్తున ప్రజలు నష్టపోతారు.. షిర్డిసాయి కాకపోతే మరో కంపెనీని తెచ్చుకుంటారు.. నేనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని చెప్పిన వారు ఎందుకు అవినితి గురించి మాట్లాడారు.. 27సంవత్సరాల క్రితమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన తాయిలాల వల్ల సంస్కరణలు వచ్చాయి.. మనకంటే ముందుగా హర్యానా లాంటి రాష్టాలు సంస్కరణలు వచ్చాయి.. కేంద్రము చాక్ కెట్ అశ చూపించి విద్యుత్ బోర్డులు రద్దు చేసి జనరేషన్,డిస్టిబ్యూషన్ పేరుతో విడదీసి కార్పొరేషన్ పేరుతో కమర్షియల్ గా మార్చారు.. పాతిక సంవత్సరాల తర్వాత నష్టం తప్ప లాభము లేదు.. ప్రభుత్వ జవాబు దారీ తనము లేకుండా చేసారు.. ఈఅర్ సి పేరుతో రిటైర్డ్ జడ్జీని తెచ్చి పెట్టారు.. ఈ అర్ సి వల్ల ఎవ్వరికి న్యాయము.. ఈ అర్ సి అనేది డిస్టిబ్యూషన్ సంస్థల తప్పులకు వత్తాసు పలుకుతుంది.. గత రెండు సంవత్సరాలుగా అవినీతి ప్రేమకథ క్లైమాక్స్ నడుస్తుంది.. ఈ అర్ సి అనుమతి లేకుండా టెండర్లు పిలిచారు.. ఈ అర్ సి కి చైర్మన్ కూడా లేరు.. పర్మిషన్లు లేకుండా టెండర్లు ఓకే చేసి పాత డేట్ తో ఈ అర్ సి పర్మిషన్ కొసము ప్రయత్నము చేసారు.. తిరుపతి ప్రధాన కేంద్రం ఎస్ పిడిసిఎల్ కు 11లక్షల వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్ ఉన్నాయి.,బి ఇక్కడ అందువల్లనే ఎక్కువ ఆదాయము,,అవినీతి ఇక్కడే.. ఏడాదికి50వేల కోట్ల అవినీతి జరిగింది.. అవినీతికి ఎస్పీడిసిఎల్ ఎక్స్ పర్ మెంట్ ల్యాబ్ గా మారింది.. ఓ మాపియా చేతిలో ఇప్పటికి ఎస్ పి డిసిఎల్ ఉంది.. ప్రభుత్వం మారిన మాపియా చేతుల్లోనే ఉంది.. కాంపీటేషన్ లేకుండా నిబంధనలు మార్చి ఇద్దరికే టెండర్లు వచ్చే విదంగా నిబంధనలు మార్చారు.. తోషిభా,షిర్డిసాయి ఎలక్ట్రానిక్ మాత్రమే క్యాలిపికేషన్ ఇచ్చి అర్డర్లు ఇచ్చే విదంగా టెండర్ నిబంధనలు మార్చారు.. ఈ దరిద్రాన్ని మిగత రెండు డిస్టిబ్యూషన్ కు అంటించారు.. గత సిఎండి సంతోష్ రావు దే కీలక పాత్ర.. క్యాన్సర్ లాగా మాపియా అక్రమించింది.. ఓకే సంస్థకు 90శాతము పనులు ఇచ్చారు.. ఇన్స్ పెక్షన్ ఉండదు... సప్లయి చేయకున్న బిల్లులు డ్రా చేసారు.. షిరిడి సాయి గోడౌన్ లో మీటర్లు పరికరాలు ఉంటాయి

బిల్లులు మాత్రము ఇస్తారు.. ,11లక్షల మీటర్ల పరికరాల బిల్లు 1400కోట్లలో ఏన్నికల ముందు 1000కోట్లు డ్రా చేసారు. ప్రభుత్యము మారిన తర్వాత మిగతా 200కోట్లు డ్రా చేసారు. ఈ అన్యాయము ఇంకా ఎందుకు కొనసాగుతుంది. ఇది ఒక ముఠా లాగా మారిపోయింది.. సాక్షాత్తు శ్రీవారి పాదాల చెంత జరుగుతుంది. అర్ డి ఎస్ గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ సరపరా చేసే పనులను మూడు సంస్థలకు ఇచ్చారు.. ఇవి కూడా షిరిడి స్థాయి,రాఘువ, ఎన్ సిసి సంస్థలకు అప్ప చెప్పారు. 20వేల ట్రాన్స్ పార్మర్లు పంపిణీ చేసామన్నారు.. రెండు సంవత్సరాలుగా బిగించలేదు... ప్రజలను నిస్పృహ పూరిత వాతావరణం నుంచి బయటకు తీసుకురావాలి.. 2023లో విస్పలంకగా మారిన మాపియా కు అడ్డుకట్ట వేయకపోతే మరింత దారుణంగా మారుతుంది.. గత ప్రభుత్వం నిసిగ్గుగా 2023లో మొదలు పెట్టిన ఈ దోపిడిని ఎందుకు ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంది.. ఈ ప్రభుత్వానికి అపే శక్తి సామర్థ్యం లేవా??

# పుష్కరాల నిర్వహణకు సమగ్ర కార్యాచరణ

రాజమహేంద్రవరం : 2027 జరిగే గోదావరి పుష్కరాలను విజయవంతం నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ అవసరమని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. శుక్రవార కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పుష్కరాలకు చేపడుతున్న ఏర్పాట్లను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకొని 2027 గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. సుమారు ఆరు కోట్ల మంది యాత్రికులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారికి మౌలిక సదుపాయాలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, రవాణా వ్యవస్థ, వసతి, ఆహారం, వైద్య సేవలు, స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలను నిర్దేశించి దశలవారీగా పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్, క్రౌడ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అంశాలపై పోలీస్ శాఖ రూపొందిం చిన ప్రణాళికలను మరింత శాస్త్రీయంగా అమలు చేయాలని సూచించారు. విశాఖప విజయవాడ, ఖమ్మం ప్రాంతాల నుంచి రాజమండ్రి మీదుగా వచ్చే వాహనాలను పట్టణంలోకి రానివ్వకుండా ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పుష్కరాలకు వచ్చే వాహనాలు పట్టణ సరిహద్దుల్లో ఏర్పాటు చేయబోయే ప్రత్యేక పార్కింగ్ జోన్లలో నిలిపి, అక్కడి నుంచి షటిల్ బస్సులు నడిపి భక్తులను ఘాట్లకు తరలించాలన్నారు. పుష్కరాల సమయంలో రోజుకు సుమారు రెండు లక్షల మంది రైలుమార్గంలో, 25 వేల మంది బస్సుల ద్వారా రావచ్చని అంచనా ఉన్నందున, రైల్వే, ఆర్టీసీ, రవాణా శాఖలు సమన్వయంతో వారం రోజుల్లో సమగ్ర ప్రణాళిక సమర్పించాలని సూచించారు.

పుష్కరాల దష్ట్యా పట్టణంలోని సుమారు 25 ప్రధాన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. వీటిలో ముఖ్యంగా తూర్పు రైల్వే స్టేషన్, ఎయిర్‌పోర్ట్, కాతేరు, మోరంపూడి నుంచి సరస్వతి ఘాట్ రోడ్డు, కోటిలింగాల ఘాట్ రోడ్డు మార్గాల విస్తరణ ద్వారా రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. నగరంలో ఖాళీ స్థలాలను గుర్తించి పార్కింగ్ జోన్లు, తాత్కాలిక వసతి గృహాలు, ఆహార పంపిణీ కేంద్రాలు, సాంస్కతిక కార్యక్రమాల వేదికలు ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో 34 ఘాట్లు, కొవ్వూరు నియోజకవర్గంలో 31 ఘాట్లు కలిపి మొత్తం 65 ఘాట్లు 2.7 కిలోమీటర్ల మేర ఉన్నాయన్నారు. కొత్తగా 1.95 కిలోమీటర్ల మేర ఘాట్లను విస్తరించడం, నూతనంగా నిర్మించడం ద్వారా మొత్తం 4.7 కిలోమీటర్ల మేర ఘాట్లు అందుబాటులోకి వస్తాయన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం - డ్రైవర్ అజాగ్రత్త వల్లే - పల్సర్ బైక్ ను ఢీకున్న గాని - బస్సు ఆపాని డ్రైవర్

**కావేరి ట్రావెల్స్ పేరిట డి.డి.ఓ 1.ఎన్-9490- రిజిస్ట్రేషన్ చేసిన బస్సు!**
**బస్సుఢీకొని మృతి చెందిన పల్సర్ వాహనదారుడు - శివశంకర్!(20)**
**ఈ బస్సు పై 16-ట్రాఫిక్ ఉల్లంఘనులు!**
**ఓవర్ స్పీడ్-డేంజరస్ డ్రైవింగ్ సహా మొత్తం 23,వేల వరకు ఫైన్ లు!**





**తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:అక్టోబర్,24**

ఆంధ్రప్రదేశ్ కర్నూలు చిన్నటేకూరు వద్ద కావేరి ప్రవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై మంటలు చెలరేగి బూడిదైన విషయం ఈ విధముగా జరిగినట్లు ఆరోపణలు! కర్నూల్ ప్రజా నగర కు చెందిన శివశంకర్ పల్సర్ బైక్ను బస్సు ఢీకొనగా బస్సు క్రింద పల్సర్ బండి పడగా బస్సును ఆపకుండా 300,మీటర్ల దూరం బైకును లాక్కొని వెళ్లిన నేపథ్యంలోనే ఆ ట్రావెల్స్ బస్సు క్రింది భాగం నుంచి మంటలు చెలరేగిన కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని సమాచారం. బస్సు ఢీకొనగా మరణించిన పల్సర్ వాహనదారుడు మృతి చెందిన శివశంకర్ వయసు 20 సంవత్సరాలు ఉన్నట్లు ఆ బంధువులు తెలిపినట్లు పబ్లిక్ సమాచారం ఈ కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో తాజా సమాచారం ప్రకారం 11.మంది మృతదేహాలను ఇప్పటి వరకు వెలికి తీసినట్లు సమాచారం. మరికొందరి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది అయితే,ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణిస్తున్న వారి జాబితా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ బస్సులో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27),కీర్తి(30),పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27),ఆకాశ్(31)గిరిరావు (48),బున సాయి(33),గణేశ్(30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64),కిశోర్ కుమార్ (41)రమేష్(30)అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22),మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24),అన్డోజ్ నవీన్‌కుమార్ (26),ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25),వేణు.గుండ (33), చరిత్ (21),చందన.మంగ (23), సంధ్యారాణి మంగ (43),గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24),హారిక (30), శ్రీహర్ష (24),శివ (24),శ్రీనివాస రెడ్డి (40),సుబ్రహ్మణ్యం (26),కె.అశోక్ (27),ఎం.జి.రామారెడ్డి(50), ఉమాపతి (32),అమృత్ కుమార్ (18),వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నట్లు సమాచారం. క్షాగా,బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో- జయసూర్య,రామిరెడ్డి, అకీరా,వేణుగోపాల్ రెడ్డి,హారిక, సత్యనారాయణ,శ్రీలక్ష్మి,నవీన్ కుమార్,అఖిల్,జస్మిత, రమేశ్,సుబ్రమణ్యం,ఉన్నట్లు సమాచారం. అయితే,ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి డిఎన్‌ఏ - టెస్టులు చేశాకే మృతుల పూర్తి వివరాలను పోలీసులు మీ డియాకు వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఘోర బస్సు ప్రమాదం హైదరాబాద్ లో అన్ని కార్యాలయాలను మూసివేసిన కావేరి ట్రావెల్స్

**కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం**
**ప్రమాదంలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనం**
**బైక్ ఢీకొట్టడంతో చెలరేగిన భారీ మంటలు**
**పలువురు హైదరాబాద్ ప్రయాణికుల ఫోన్లు స్విచ్ ఆఫ్**
**ప్రమాదానికి గురైన బస్సుపై గతంలో రాష్ డ్రైవింగ్ చలాన్లు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటన అందరిలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద వేగంగా వస్తున్న బస్సును ఓ బైక్ ఢీకొట్టింది. దీంతో బైక్ బస్సు ముందు భాగంలో చిక్కుకుపోయి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించడంతో లోపల ఉన్న ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని తమ కార్యాలయాలన్నింటినీ మూసివేసింది. ఘటన జరిగినప్పటి నుంచి యాజమాన్యం అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. అంతేకాకుండా, ప్రమాదానికి గురైన బస్సుపై గతంలో తెలంగాణలో రెండుసార్లు రాష్ డ్రైవింగ్ చలాన్లు విధించినట్లు సమాచారం. ఈ బస్సులో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల నుంచి ప్రయాణికులు ఎక్కారు. కూకట్‌పల్లి నుంచి ఏడుగురు ఎక్కగా, వారిలో హర్ష, రామిరెడ్డి, సూర్య ప్రాణాలతో బయటపడ్డారు. ధాత్రి, చందన, మంగా, అమృత్ కుమార్ అనే ప్రయాణికుల ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయి. సూరారం నుంచి ఎక్కిన గుణ సాయి క్షేమంగా ఉన్నారు. బహదూర్‌పల్లిలో




బస్సు ఎక్కిన సుబ్రహ్మణ్యం సురక్షితంగా బయటపడగా, అదే ప్రాంతానికి చెందిన ప్రశాంత్ ఫోన్ కలవడం లేదు. గండిమైసమ్మ చౌరస్తా వద్ద ఎక్కిన సత్యనారాయణ, చింతల్‌లో ఎక్కిన వేణు గుండాల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ వారి ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన హైడ్రా కమిషనర్.



**మంగళగిరి నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

మంగళగిరి క్యాంప్ ఆఫీస్‌లో పవన్‌ను కలిసిన రంగనాథ్. పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హైడ్రా చీఫ్.

# రోడ్డు అధ్వానం.. వెళ్లాలంటే భయం..

సత్తెనపల్లి : పట్టణంలోని 10వ వార్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి గుడి రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు గుండా వెళ్లే బీసీ హాస్టల్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా ఈ రోడ్డు బురదమయమై, పెద్ద పెద్ద గుంతలు, ముళ్ళ కంప, చెట్లు పాములతో తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. రాత్రులు వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో మందు బాబులు, ఆకతాయిలు అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. వీరు తమ ప్రవర్తనతో స్థానిక మహిళలు, హాస్టల్ విద్యార్థినులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాత్రులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించాలంటే బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.



మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు మరమ్మతులు చేయించాలని, కంపచెట్లను తొలగించి విధిదీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం గతంలోనే మున్సిపల్ తీర్మానం చేసినా పనులు మాత్రం చేయడం లేదని స్థానికులం టున్నారు.

# బీ.హెచ్.ఈ.ఎల్ నుండి శబరిమల వరకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర

## -అతిథిగా మాదిరి ప్రిథ్వీరాజ్

**పటాన్‌చెరు: అక్టోబర్ 24 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం రోజు బీహెచ్‌ఈఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రకు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరై జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ గారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుని ఆధ్యాత్మిక ప్రస్థానంలో ఒక అత్యంత ముఖ్యమైన దశ. ఇది మనసుకు మానసిక ప్రశాంతతను, ఆత్మకు ఏకాగ్రతను ప్రసాదించి, భక్తి భావాన్ని మరింతగా బలపరుస్తుంది. అయ్యప్ప స్వామి ఉపదేశించే నియమం, నిష్ఠ, నియంత్రణ మన జీవన విధానంలో సాత్వికతను నింపుతాయి. ఈ యాత్ర భక్తుల్లో సేవాభావం, సహనశీలత, ఆత్మనిగ్రహం వంటి విలువలను పెంపొందించే ఒక దివ్యమైన అనుభూతి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొని, స్వామి సన్నిధి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. 'స్వామియే శరణం అయ్యప్ప'



నినాదాలతో వాతావరణం భక్తి భావంతో నిండిపోయింది.

# రోడ్ నెంబర్ లో నిర్మాణంలో ఉన్న పార్క్ పనులను అకస్మికంగా తనిఖీ చేసిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24

హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45 లో నిర్మాణంలో ఉన్న జీహెచ్‌ఎంసీ'పెట్ అండ్ ప్లే పార్క్' పనులను ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. పలు వివాహ శుభకార్యాలకు హాజరై తిరిగివస్తున్న సందర్భంలో పార్క్ వద్ద ఆగిఅక్కడజరుగుతున్నపనులనుపరిశీలించారు. చెత్తా చెదారంతో నిండిన ఆ ప్రభుత్వ స్థలంకబ్జాకు గురికాకుండా, పార్క్ నిర్మాణం చేయాలనిముఖ్యమంత్రిగారుగతంలో జీహెచ్ ఎంసీ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న నేపథ్యంలోపార్క్‌లో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి గారు ఆకస్మికంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగాపార్క్‌లోపనిచేస్తున్న కూలీలకు ముఖ్యమంత్రి గారు ఆప్యాయంగా పలకరించారు. పనులకు సంబంధించిన వివరాలతో పాటు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# సరైన సమయంలో కేసీఆర్ కు మద్దతుగా రంగంలోకి జగన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

ఏపీ మాజీ సీఎం జగన్ తెలంగాణ రాజకీయాల్లో తెర మీదకు వచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి లో చంద్రబాబు కంటే.. వైఎస్సార్.. కేసీఆర్ చేసిన అభివృద్ధి ఎక్కవని చెప్పుకొచ్చారు. ఎవరు ఏం చేసారో వివరించారు. 2017 నుంచి తెలంగాణ రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్ తాజాగా హైదరాబాద్ అభివృద్ధి లో కేసీఆర్ గురించి ప్రస్తావించిన అంశాలు జూబ్లీహిల్స్ బైపోల్ వేళ ఆసక్తి కరంగా మారాయి. కేసీఆర్ కు పరోక్షంగా జగన్ మద్దతుగా నిలుస్తున్నారనే చర్చ మొదలైంది. జగన్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు ఈ ఎన్నిక వేళ కొంత మేర బూస్టింగ్ గా కనిపిస్తోంది.బి

ఏపీ - తెలంగాణ మాజీ ముఖ్యమంత్రులు జగన్ - కేసీఆర్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఇద్దరూ చంద్రబాబు లక్ష్యంగా రాజకీయం చేసిన నేతలే. 2019 లో జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి కేసీఆర్ హాజరయ్యారు. ఆ తరువాత హైదరాబాద్ కు జగన్.. అమరావతికి కేసీఆర్ వచ్చిన సమయంలో కలిసి సుదీర్ఘ చర్చలు చేసారు. ఇద్దరూ రెండు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్ల ఓడిపోయారు. అయినా.. ఇద్దరి మధ్య సాన్నిహిత్యం తగ్గలేదు.బి

ప్రత్యక్షంగా కలవకపోయినా.. పలు సందర్భాల్లో పరోక్షంగా ఇద్దరి మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు ఇద్దరూ ప్రతిపక్ష నేతలుగా ఉన్నారు. కాగా, జూబ్లీహిల్స్ బై పోల్ లో గెలుపు కేసీఆర్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఈ ఎన్నిక పైన సమీక్షలు నిర్వహిస్తున్న వేళ జగన్ చేసిన వ్యాఖ్యలు పార్టీ నేతల్లో ఆసక్తి కర చర్చగా మారాయి.జూబ్లీహిల్స్ లో ఇప్పుడు సామాజిక వర్గాల ప్రాబల్యమే గెలుపు ఓటములను డిసైడ్ చేయటం పక్కాగా కనిపిస్తోంది. అందులో భాగంగానే మాగంటి గోపీనాథ్ సతీమణినే కేసీఆర్ వ్యూహాత్మకంగా ఎంపిక చేసారు. 2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయినా.. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ కే ప్రజలు పట్టం కట్టారు. ఇక.. ఇప్పుడు జూబ్లీహిల్స్ లో కేసీఆర్ స్వయంగా గెలుపు కోసం వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఏపీ మాజీ సీఎం జగన్.. హైదరాబాద్ అభివృద్ధి లో కేసీఆర్ పాలనా పరమైన నిర్ణయాలను ప్రశంసించారు.బిహైదరాబాద్ అభివృద్ధి లో వైఎస్సార్.. కేసీఆర్ పాత్ర కీలకం అని చెప్పుకొచ్చారు. తెలంగాణా సహా హైదరాబాద్ అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు అన్న జగన్ మాటలు ఇప్పుడు జూబ్లీహిల్స్ బై పోల్ వేళ కీలకంగా మారుతున్నాయి. జూబ్లీహిల్స్ లో ఏపీ నుంచి వచ్చి స్థిర పడిన ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉంది. అయితే, ఇప్పుడు జగన్ సరైన సమయం లో కేసీఆర్ బ్రాండ్ పెరిగేలా చేసిన వ్యాఖ్యలు గులాబీ టీంకు మాత్రం జోష్ పెంచేలా కనిపిస్తున్నాయి.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో లోపాలు సహించం మంత్రి సీతక్క హెచ్చరిక

**సరుకుల సరఫరాలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు**
**చిన్నారుల హాజరు 90% లక్ష్యం**
**డిసెంబర్ లోపు సౌకర్యాలన్నీ పూర్తి చేయాలి**
**మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క**

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24



మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిపై తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులతో శుక్రవారం నాడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరాలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనె, బాలమృతం, మురుకులు, బియ్యం వంటి వస్తువుల సరఫరాపై జిల్లాలవారీగా సమీక్ష నిర్వహించిన ఆమె, కొన్ని జిల్లాల్లో సరఫరా 50 శాతానికి కూడా చేరకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వంలో జరిగినట్లుగా సరఫరాదారులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి సీతక్క, అలసత్వం ప్రదర్శిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఆమె స్పష్టం చేశారు.

చిన్నారుల సంరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది పూర్తి బాధ్యత వహించాలని ఆదేశిస్తూ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 90 శాతం లబ్ధిదారులు ఎఫ్ ఆర్ ఎస్ విధానంలో సరుకులు అందుకుంటుండగా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల లోపు అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా ప్రారంభం కావాలన్నారు. కేంద్రాలు ఆలస్యంగా తెరుచుకుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెల కనీసం ఒక కొత్త చిన్నారి చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్లే స్కూళ్ల స్థాయిలోనే విద్యా నాణ్యత ఉండేలా తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని సూచించారు.

ఈ నెలలో ఇప్పటి వరకు గర్భిణుల హాజరు 80%, బాలింతల హాజరు 85% ఉండటం పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల హాజరు ప్రస్తుతం 68% ఉండగా, దాన్ని 90%కు పెంచే లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా పురోగతి నివేదికలను సమర్పించాలన్నారు.

బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలవాలని పిలుపునిచ్చిన సీతక్క, ప్రతి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే శక్తి సదనాలు, స్టే హోమ్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి పర్యవేక్షించాలని సూచించారు.

మంత్రి సీతక్కతో పాటు సమీక్షలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హాస్టళ్లు, కాలేజీల్లో సీసీ కెమెరాలు పెట్టాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్తెనపల్లి : హాస్టల్, కళాశాలల విద్యార్థినులకు రక్షణ కల్పించాలని, హాస్టల్స్‌లో, కళాశాలలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, ఉపాధ్యక్షులు జి.ఉమశ్రీ డిమాండ్ చేశారు. పట్టణంలోని 17వ వార్డు, మండలంలోని రెంటపాళ్లలో శుక్రవారం నిర్వహించిన సదస్సుల్లో వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరిలో గురుకుల పాఠశాలకు చెందిన బాలికపై మాజీ కౌన్సిలర్ లైంగిక వేధింపులు దుర్మార్గమన్నారు. దేశంలో, రాష్ట్రంలో కూడా మహిళలపై దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. భేటి బచావో.. భేటి పడావో అని ప్రధాని మోడీ నినాదం ప్రచారానికే పరిమితమవుతోందన్నారు. పిల్లలు, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచాలని, వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దారుణాలకు ఒడిగట్టిన వారిని వేగంగా విచారణ చేసి శిక్షలు అమలు చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఐద్వా పల్నాడు జిల్లా అధ్యక్షులు జె.అనూష, పట్టణ అధ్యక్షులు కె.సుధారాణి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య, ఐద్వా నాయకులు ఎం.రమాకుమారి, ఎస్.స్వాతి, జయలక్ష్మి, నిరంజని, హైమావతి పాల్గొన్నారు.

# కావేరీ బస్సు ప్రమాదంలో యాదాద్రికి చెందిన యువతి మృతి



కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24

బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న అనూష అనే యువతి దీపావళి పండుగ సందర్భంగా.. సొంతూరుకు వచ్చిన అనూష బెంగళూరు వెళ్లేందుకు రాత్రి ఖైరతాబాద్‌లో బస్సు ఎక్కిన అనూష ప్రమాదంలో సజీవదహనం.. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న బంధువులు.

# ప్రైవేట్ ట్రావెల్స్‌పై కఠిన చర్యలు త్వరితం చేయాలి

**ప్రజల ప్రాణాలే ప్రభుత్వ ధర్మం అని భావించాలి**
**చుంచు కుమార్  అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు**

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 24:



కర్నూలు చిన్నటేకూరు వద్ద అక్టోబర్ 23 నీటి తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదం దేశమంతా దగనిపించింది. ఈ విషాదం వెనుక సమగ్ర నిర్లక్ష్యం ఉందని, ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు లాభాన్ని పరమావధి గా భావించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం అన్యాయం అంటూ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రాధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఘటన సరళి

హైదరాబాదు – బెంగళూరు రూట్‌లోని వేమూరి కావేరీ ట్రావెల్స్ ఓ వోల్వో స్లీపర్ బస్సు (DD 01 AN 9190) చిన్నటేకూరు సమీపంలో ఒక బైక్‌ను ఢీకొట్టి ఆ బైక్ పెట్రోల్ ట్యాంక్ పేలడంతో వెంటనే మంటలు వ్యాపించాయి. కొన్ని నిమిషాల్లోనే బస్సు మొత్తం దగ్ధమైకి, ప్రయాణికులలో కనీసం 19 మంది మృత్యువాతపడ్డారు, ఇంకా అనేకమంది తీవ్ర గాయాలతో కాగా, సుమారు 12 మంది ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో చిన్నారులు, ఐటీ ఉద్యోగులు కూడా ఉన్నారు.

మూల కారణం ు నిర్లక్ష్యం స్పష్టం

ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు తెలిపినట్టుగా:

బైక్ ఢీకొనడం తరువాత పెట్రోల్ ట్యాంక్ పేలుడు జరిగింది.

బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా ప్రయాణానికి నిలుపబడినట్టు అనుమానం.

డ్రైవర్ నిర్లక్ష్యం మరియు బస్సు యాజమాన్యపు పాలనా పొరపాట్లు ముఖ్య కారణాలుగా గుర్తించబడ్డాయి.

చుంచు కుమార్ పేర్కొన్నారు: "ప్రైవేట్ బస్సు యజమాన్యాలు లాభాల కోసం ప్రాణాలను త్యజిస్తున్నారు. ఆర్టీవో, రవాణా శాఖ మాత్రమేనని కాదు ు బాధ్యులపై కఠిన చర్యలు తప్పనిస "

చుంచు కుమార్ డిమాండ్లు (తక్షణం అమలు చేయవలసినవి)

1. ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థల పై వెంటనే తీవ్రమైన శిక్షలు విధించాలిబీ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేని బస్సులను నేరుగా చట్టపరంగా నిలిచేలా చేయాలి.

2. సంబంధిత ఆర్టీవో అధికారుల నిర్లక్ష్యంపై సత్యనిర్ణయం జరిపి, బాధ్యులపై విధివిధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

3. ప్రతి బస్ రూట్‌పై ర్యాండమ్ తనిఖీలు పెంచి, డ్రైవర్ల శిక్షణ, డ్యూటీ గంటలు, డ్రంక్ టెస్టింగ్ వంటి నియమాలు కఠినంగా అమలు చేయాలి.

4. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం కనీసం ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా  ఇవ్వాలిబీ గాయపడిన వారికి ఉచిత వైద్యసేవలు మరియు జీవితోద్ధరణ కార్యక్రమాలు అందజేయాలి.

5. ట్రావెల్స్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసుల నమోదు చేసి, ఆయా సంస్థలపై సదుపాయాల పునఃపరిశీలన జరపాలి.

సామాజిక%-%సాహిత్య సూచనలు ు వేమన, కాళోజీ సమ్మతిలో మాటలు

చుంచు కుమార్ ఈ దుస్థితిని ప్రస్తావిస్తూ వేమన భావనలను గుర్తుచేశారు:

"ధనమేల గాక ధర్మమేల గాక దయలేని వాడు మానవుడు కాడు."

కాళోజీ భావాన్ని సూచిస్తూ అన్నారు:

"పల్లెదారి పీడనే దేశదుఃఖంబీ ప్రజల గోసే అధికార వ్యవస్థ బలహీనత."

ఈ మాటలు ఈ సంఘటనలోని హృదయబద్ధకంలోని అసమర్థ పాలనా మరియు నిర్లక్ష్యపు భావనను మరింతగా వెలికి తీయగలవు అని చుంచు కుమార్ వర్ణించారు.

అసెంబ్లీకి పిలుపు ు పాలనా సంస్కరణ అవసరం

చుంచు కుమార్ ప్రభుత్వం, రవాణా శాఖ మరియు ఆర్టీవోలకు ముక్కు కింద పెట్టడం కాకుండా ు ఆచరణాత్మక రీతిలో మార్పులు చేయాలని కోరారు. సరైన నియంత్రణలు, శిక్షణా ప్రమాణాలు, ర్యాండమ్ తనిఖీలు, బాధ్యతాయుత అమలుపోషణ లేకపోతే ఇలాంటి ముఖ్యమైన ప్రాణ నష్టాలు మళ్లీ జరుగుతాయని ఆయన హెచ్చరించారు.

హృదయాన్నే కదిలించే పిలుపు

ఈ దుర్ఘటన భారత ప్రజల మనోస్థితిని కదిలించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించే ఈక్రమపు ప్రకటనలు, సానుభూతి మాటలు మాత్రమే కాకుండా, తక్షణ, కఠిన చర్యలుగా మారాలని. ప్రజల ప్రాణాలు, ప్రయాణ సురక్ష కోసమే ప్రభుత్వ పరిపాలన ఆమెరుతున్నప్పుడే చూసుకోవాలిబీ లేకపోతే మరెంతమంది వేదనలను గురికావలసి ఉందో

# ఏం జరిగిందో తెలిసేలోపే..



నివాస్ న్యూస్ ప్రతినిధి

కర్నూలు ప్రతినిధి : 'ఏం జరిగిందో తెలిసేలోపే బస్సు మొత్తం మంటల్లో కాలిపోయింది. అద్దాలు పగలగొట్టుకుని ఏదోలా బయటపడ్డాం' అని కర్నూలు బస్సు దుర్ఘటనలో బయటపడ్డ మృత్యుంజయులు చెప్పారు. ప్రమాదం నుంచి వారు బయటపడిన తీరును వారు 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు.

డోర్‌లో నుంచి దూకాను

నేను హైదరాబాదులో కోచింగ్ తీసుకుంటున్నాను. వ్యక్తిగత పనిపై బెంగళూరు వెళ్లేందుకు కావేరీ బస్సు ఎక్కాను. పెద్ద శబ్దం వచ్చింది. మెలుకువ వచ్చేసరికి మంటలు వ్యాప్తి చెందడంతో డోర్‌లో నుంచి దూకి బయటపడ్డాను. నేను బయటకు దూకిన తర్వాత బస్సు మొత్తం కాలిపోయింది – ఎస్.హారిక, నెల్లూరు

ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డాను

బెంగళూరులో జాబ్ చేస్తున్నాను. ప్రమాద సమయంలో ఎమర్జెన్సీ డోర్ బ్రేక్ చేసుకుని ఎదుటి వ్యక్తి దూకిన తర్వాత దూకాను. నాతోపాటు మరో ఆరుగురం దూకి ప్రాణాలతో బయటపడ్డాం. నేను దూకిన తర్వాత వేగంగా మంటల వ్యాప్తి చెంది బస్సు కాలిపోయింది.

నవీన్ కుమార్, హైదరాబాద్, హయత్ నగర్

ముందు డోర్ క్లోజ్ చేసి ఉంది

హైదరాబాదులో జాబ్ చేస్తున్నాను. పనిపై బెంగళూరుకు వెళ్తున్నాను. శబ్దం రావడంతో మెలుకువ వచ్చి లేవగానే పొగ వాసన వచ్చింది. ముందు డోర్ క్లోజ్ చేసి ఉండడంతో ఏం జరిగిందో తెలియలేదు. వెనకాల గ్లాస్ పగలగొట్టుకొని దూకాను. గ్లాస్ పగలగొట్టేలోపే మంటలు ప్రారంభం కావడంతో కష్టంతోటి దూకి ప్రాణాలతో బయటపడ్డాను. కాలు ఫ్రాక్చర్ అయింది.

సత్యనారాయణ, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా

ఇంటర్వ్యూ కోసం వెళ్తూ..

బిటెక్ పూర్తి చేసి ఇంటర్వ్యూ కోసం హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరాను. ప్రమాదం జరిగిన వెంటనే మంటలు రావడంతో పక్కనే ఉన్న ఎగ్జిట్ డోర్‌ను పగలగొట్టి దూకాను. దీంతో, రెండు యాంకిల్స్ ఫ్రాక్చర్ అయ్యాయి.

సూర్య, మియాపూర్, హైదరాబాద్

డ్రైవర్ అలర్ట్ చేయలేదు

బెంగళూరులో ఏషియన్ పెయింట్స్‌లో సేల్స్ జాబ్ చేస్తున్నారు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చి అక్కడి నుంచి బెంగళూరుకు కావేరీ బస్సు ఎక్కాను. బస్సు దేన్నో ఢకొన్న శబ్దం వచ్చింది. లేచి చూస్తే బస్సులో పొగ, మంటలు రావడం ప్రారంభమయ్యాయి.

వెంటనే గ్లాస్ పగలగొట్టి బయటకు దూకాను. నాతో పాటు ఎనిమిది మంది బయటకు దూకాం. ఇంత జరిగినా డ్రైవర్, క్లీనర్ ప్రయాణికులను అలర్ట్ చేయలేదు. చేసి ఉంటే అందరూ బయట పడేవారు.

# యుఎఇ, ఎపిల మధ్య సరికొత్త వాణిజ్య బంధం

అమరావతి బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బృందం యుఎఇ పర్యటనలో భాగంగా చివరి రోజు ఆ దేశ మంత్రులు, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తొలుత యుఎఇ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిఎన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. యుఎఇ, ఆంధ్రప్రదేశ్ మధ్య వాణిజ్య బంధాన్ని పెంపొందించే అంశంపైనా, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడుల గురించి ఇరువురు నేతలు చర్చించారు. భారత్, యుఎఇ దేశాలు నాలెడ్జ్ ఎకనామీపై ప్రస్తుతం దృష్టి పెట్టినట్లుగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాలన, పౌర సేవలను మరింత మెరుగ్గా అందించే అంశంపై రాష్ట్రానికి సహకారం అందించాలని సిఎం కోరారు. సాంకేతికంగా పౌరసేవలు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్‌టిజిఎస్‌తో ఇచ్చిపుచ్చుకునే అంశంపై ఇరువురు నేతలు అవగాహనకు వచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ %-% దుబారు సిలికాన్ ఒయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై రెండు ప్రభుత్వాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ముఖ్యంగా ఆహార భద్రతకు సంబంధించి రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు యుఎఇ ఆర్థిక వ్యవహారాల మంత్రి ఆసక్తి కనబరిచారు. విదేశీ వాణిజ్య శాఖ మంత్రి థానీ బిన్ అహ్మద్ జియౌదితోనూ ముఖ్యమంత్రి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా ఇరు పక్షాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారం అంశాలపై చర్చ జరిగింది. థానీ బిన్ అహ్మద్ భారతదేశం %-% యుఎఇల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ బంధాన్ని ప్రస్తావిస్తూ, రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# నూతన ఐటి రూల్స్‌పై ఆందోళనలు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రూల్స్‌లో మార్పులు చేసింది. ఇటీవలే కొత్త నిబంధనలను నోటిఫై చేసింది. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో లేదా ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలోని కంటెంట్‌ను తొలగించాలంటూ ఆదేశాలివ్వడానికి కేవలం ఉన్నతస్థాయి ప్రభుత్వ లేదా పోలీసు అధికారులు మాత్రమే అర్హులు. కొత్త నిబంధనల ప్రకారం.. ప్రభుత్వ అధికారుల్లో జాయింట్ సెక్రెటరీ లేదా అంతకంటే ఉన్నత స్థాయివారు, పోలీసు అధికారుల్లో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి) లేదా అంతకంటే పై స్థాయి అధికారులు మాత్రమే ఆదేశాలను ఇవ్వగలవారు. ఇప్పటి వరకూ ఇంతకు ముందు కింది స్థాయి అధికారులు కూడా ఈ ఆదేశాలు ఇవ్వగలిగేవారు. దీన్ని కేంద్రం ఇప్పుడు వాటిని మరింత కఠినతరం చేయటం గమనార్హం. కేంద్రం ఈ కొత్త రూల్స్‌ను నోటిఫై చేసింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ (ఐటిఆర్)లోని నిబంధన 3(1)(డి) సవరణ అనంతరం ఈ కొత్త రూల్స్ నవంబర్ 15 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఆదేశాలు ఏ విధంగా ఉండాలి?

ఈ ఆదేశాలు తప్పనిసరిగా రాతపూర్వకంగా ఉండాలి. ఏ చట్టం లేదా నిబంధన ఆధారంగా ఆ కంటెంట్ తొలగించాలి, అది ఏ విధమైన తప్పుడు కంటెంట్ (ఉదాహరణకు : ద్వేషపూరిత వ్యాఖ్యలు, అబద్ధ సమాచారం మొదలైనవి), ఏ యూఆర్ఎల్ లేదా లింక్‌ను తొలగించాలన్న వివరాలు ఆ ఆదేశాల్లో స్పష్టంగా ఉండాలి. ప్రతి నెలా, ఆ ఆదేశాలు ఇచ్చిన శాఖలోని ఒక సెక్రెటరీ స్థాయి అధికారి ఆ ఆదేశాలను సమీక్షించాలి.

ప్రభుత్వ వాదన

అయితే ఈ మార్పులు ఒక స్పష్టతను, జవాబుదారీతనాన్ని, సముచితతను తీసుకొస్తాయని ప్రభుత్వం చెప్తున్నది. కేవలం పెద్ద స్థాయి బాధ్యత కలిగిన అధికారులు మాత్రమే ఇలాంటి నిర్ణయాలు (సోషల్ మీడియా కంటెంట్ కట్టడికి సంబంధించి) తీసుకోగలుగుతారని అంటున్నది. డీప్‌ఫేక్ వీడియోలు, ఫేక్‌న్యూస్, ఆన్‌లైన్ మోసాలు వంటి సమస్యలను అరికట్ట డంలో తాజా మార్పులు సహాయపడుతాయని ప్రభుత్వం చెప్తున్నది. ప్రపంచవ్యాప్తంగా డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోలు, ఆడియోలు పెరుగుతున్నాయనీ, వీటిని కట్టడి చేసేందుకే తాజా మార్పులని కేంద్రం చెప్తున్నది. వీటిని ఉపయోగించి ప్రైవసీ ఉల్లంఘన, తప్పుడు రాజకీయ లేదా వార్తల ప్రచారం, మోసం చేస్తూ జరుగుతోన్న డబ్బు దోపిడీకి అడ్డుకట్ట వేయొచ్చని వాదిస్తున్నది.

# తలుచుకుంటేనే గుండె తరుక్కుపోయే కర్నూలు బస్సు ప్రమాద సంఘటన ప్రత్యేక వార్తా సమాహారం

## ఆ దృశ్యాన్ని తలచుకుంటే గుండె తరుక్కుపోతోంది.

**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

తెల్లవారుజామున సుమారు మూడున్నర గంటల సమయం అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. అది బెంగళూరుకు బయలుదేరిన ఒక ప్రైవేట్ వోల్వో బస్సు. కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జాతీయ రహదారిపై ఆ బస్సు వేగంగా వెళ్తోంది. అనుకోని విధంగా ఒక ద్విచక్రవాహనం వచ్చి బస్సును ఢీకొట్టింది. ఆ బైకు బస్సు కిందకు దూసుకెళ్లింది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే, బస్సు ముందు భాగం నుండి ఒక్కసారిగా మంటలు లేచాయి. నిమిషాల వ్యవధిలోనే ఆ మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి..బస్సులో ఉన్న వారంతా నిద్ర మత్తులో ఉన్నారు. కొందరికి మెలకువ వచ్చి, భయంతో హాహాకారాలు చేశారు. కానీ, వారికి బయటకు వెళ్లే దారి దొరకలేదు.ఆ మంటలు వారిని చుట్టుముట్టాయి.కొందరు ప్రాణ భయంతో అద్దాలు పగలగొట్టుకుని, ఎలాగోలా బయటపడ్డారు. వారికీ తీవ్ర గాయాలయ్యాయి..కానీ, మిగతా వారికి అంత అదృష్టం దక్కలేదు. నిద్రలోనే మృత్యు ఒడికి చేరుకున్నారు. సుమారు 20 మందికి పైగా నిండు ప్రాణాలు ఆ మంటల్లో కాలి బూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి, జరగాల్సిన ఘోరం జరిగిపోయింది. బస్సు పూర్తిగా కాలిపోయి, కేవలం అస్థిపంజరంలా మిగిలింది. ఆ దృశ్యం... రోడ్డు పక్కన కన్నీరుమున్నీరవుతున్న బంధువులు, తమవారిని గుర్తుపట్టడానికి కూడా వీలు లేని విధంగా కాలిపోయిన మృతదేహాలు... ఆ కుటుంబాలకు తీరని విషాదం, ఆ వేదన వర్ణించలేనిది. హైదరాబాద్ నుండి



సంతోషంగా ప్రయాణమైన వారు, చిన్నటేకూరు వద్ద మంటలపాలై, కుటుంబ సభ్యులకు కడసారి చూపు కూడా దక్కకుండా అయిన ఆ దృశ్యం.. నిజంగా గుండెను మెలిపెడుతోంది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుందాం.

## కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

ఈ ఘటనలో బస్సులోనే చాలామంది ప్రయాణికులు సజీవదహనం అవ్వడం అత్యంత దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి.

భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## ప్రమాదం నుంచి బయటపడ్డ 12 మంది ప్రయాణికులు



**కర్నూల్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డ ప్రయాణికులు ప్రమాదం నుంచి బయటపడ్డ జయసూర్య, రామిరెడ్డి, అకీరా.. వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ.. ప్రమాదం నుంచి బయటపడ్డ శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్.. అఖిల్, జస్మిత, రమేష్, సుబ్రహ్మణ్యం కర్నూలు ఆస్పత్రిలో 11 మందికి చికిత్స

## కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం-హెూంమంత్రి అనిత





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

ఉదయం 3 గంటల సమయంలో ప్రమాదం జరిగింది బైక్‌ను 20మీటర్లు ఈడ్చుకెళ్లడంతో స్పార్క్ వచ్చింది ఇద్దరు పిల్లలు సహా 19 మంది చనిపోయారు–అనిత 27 మంది సురక్షితంగా బయటపడ్డారు–హెూంమంత్రి అనిత మృతుల్లో ఆరుగురు ఏపీ, ఆరుగురు తెలంగాణ వాసులు బస్సు డ్రైవర్ కస్టడీలో ఉన్నారు–హెూంమంత్రి అనిత అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని సీఎం ఆదేశించారు విచారణలో అన్ని అంశాలు తేలుతాయి–అనిత 3 శాఖలతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తాం–అనిత

## కర్నూలుజిల్లాలో బస్సు ప్రమాదంపై లోకేష్ దిగ్భ్రాంతి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన లోకేష్ క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించిన లోకేష్

## మరణించిన వారిని గుర్తించేందుకు డీఎన్‌ఏ నమూనాల సేకరణ

**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్**

అక్టోబర్ 24 కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంటుకు ఆదేశాలు " బస్సులోనే భౌతిక కాయాలు ఉన్నాయి పరిస్థితులకు అనుగుణంగా ఘటన స్థలం వద్దే భౌతిక కాయాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం ఫోరెన్సిక్ వైద్యులను ఘటన స్థలానికి పంపించాం భౌతిక కాయాల తరలింపునకు మహాప్రస్తానం వాహనాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. చనిపోయిన వారిని గుర్తించేందుకు డీఎన్‌ఏ నమూనాలు కూడా సేకరిస్తున్నాం. స్వల్పగాయాలతో 12 మంది ఆసుపత్రిలో చేరారు. ప్రాథమిక చికిత్స



అనంతరం క్షతగాత్రుల్లో ఆరుగురు డిశ్చార్జి అయ్యారు. బస్సులో (ఎత్తు) నుంచి దిగడంవల్ల ఒకరికి ఎక్కువ దెబ్బలు తగిలాయి. ఈయన ఆరోగ్య పరిస్తితి నిలకడగానే ఉంది." అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## కర్నూల్ ప్రమాదం లో మృతులు కుటుంబం





**కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

దీపావళి కి హైదరాబాద్ వెళ్లి తిరిగి బెంగుళూరు కి వస్తూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబం.. గోళ్ళవారిపల్లె విషాదఛాయలు

## కర్నూలు జిల్లా ప్రమాదం పై చంద్రబాబు దిగ్భ్రాంతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

సీఎస్, అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు సహాయక చర్యల్లో పాల్గొనాలని చంద్రబాబు ఆదేశం బాధితులకు అవసరమైన సహాయం అందించాలన్న సీఎం

## కర్నూలు బస్సు ప్రమాదం పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 24**

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా.. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం : ప్రధాని మోదీ

## సీటింగ్ అనుమతితో స్లీపర్‌గా నడుపుతూ

కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని ఆహుతి చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు సీటింగ్ అనుమతి తీసుకుని స్లీపర్‌గా నడుపుతున్నట్లు తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కుమార్ ఈ బస్సును కొనుగోలు చేసి ఎన్‌ఒసి తీసుకుని కేంద్రపాలిత ప్రాంతమైన దయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో అక్కడ రిజిస్ట్రేషన్ చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. దయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ ఒడిశాలోని రాయగడలో అటెస్టేషన్, ఫిట్నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అటెస్టేషన్, ఫిట్నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు.

## డెత్ జర్నీ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కర్నూలు :హాయిగా నిద్రపోయి ఉదయాన్నే ఉద్యోగాలకు, ఇతర పనులకు వెళ్లవచ్చు అనుకుంటూ ఆ స్లీపర్ బస్సు ఎక్కిన వారికి ఆ క్షణంలో తెలియదు అదే తమ చివరి ప్రయాణమని! ఎక్కవలసిన స్టేజిలో మిస్ అయిన వారు హడావిడిగా తరువాత స్టేజ్‌లో వచ్చి మరీ ఎక్కారు. కొందరైతే ఆటోలలో, క్యాబ్‌లలో ఛేజ్ చేసి మరీ ఎక్కారు! ఏదో ఒక విధంగా బస్సు ఎక్కితే హాయిగా పడుకోవచ్చు ఉదయం పనులు అంతే హ్యాపీగా చేసుకోవచ్చన్నది వీరి ఆశ! కానీ, జరిగింది వేరు! అనూహ్యంగా జరిగిన ప్రమాదం బస్సును నిలువునా దగ్ధం చేసింది. నిబంధనలు ఏమాత్రం పాటించని, భద్రతా ప్రమాణాలను అణుమాత్రం కూడా పట్టించుకోని ప్రైవేటు నిర్వాకం ఆ ప్రయాణాన్ని డెత్ జర్నీగా మార్చింది. మంటల ధాటికి నిమిషాల్లోనే కాలిబుగ్గై ఇనుప అస్థిపంజరంగా మారిన బస్సులో కొందరు ప్రాణాలు దక్కించుకున్నా మృత్యు రక్కసిని అతి సమీపం నుండి చూశారు!